TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 53 | బుధవారం, జూన్ 5, 2024 | కంప్లమెంటరీ కాపీ | పేజీలు : 4



## బీహార్‌లో ఆర్జెడికి కోలుకోలేని దెబ్బ

2వ పేజీలో...

**29 స్థానాల్లో ఎన్‌డిఏ కూటమికి అవకాశాలు దేశ రాజకీయాలను గమనిస్తున్న నితీశ్**

పాట్నా, : బీహార్‌లో ఆర్జేడీకి కోలుకోలేని విధంగా ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలోని మొత్తం 40 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో ఎన్డీఏ కూటమి దూసుకుపోతున్నది. సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ 13 సీట్లలో లీడ్‌లో ఉండగా, బీజేపీ 11 చోట్ల, లోక్‌జనశక్తి 5 చోట్ల తిరుగులేని ఆధిక్యంలో దూసుకుపోతున్నాయి. ఇక ఇండియా కూటమిలోని ఆర్జేడీ 4, సీపీఐఎంఎల్ 2, సీపీఐ, కాంగ్రెస్, హెచ్ఏఎంఎస్ ఒక్కో చోట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. ఇతరులు 2 సీట్లలో లీడ్‌లో ఉన్నారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ కుమార్తె మీసా భారతి పాటలీపుత్రలో బీజేపీపై 6,665 ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఇక సరన్‌లో పోటీచేస్తున్న లాలూ చిన్న కుమార్తె రోహిణి ఆచార్యపై బీజేపీ అభ్యర్థి 998 ఓట్ల మెజార్టీతో ఉన్నారు. ఈ క్రమంలో దేశ రాజకీయాలు మారుతున్నాయి. ఇప్పుడు అంతా మోడీకి వ్యతిరేకంగా జట్టు కట్టే ఛాన్స్ కోసం చూస్తున్నారు.



## లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు అస్పష్టం

2వ పేజీలో...

**మరోమారు సంకీర్ణానికి ఓటేసిన ప్రజలు**
**బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు దక్కని సంపూర్ణ మెజార్టీ**
**246 సీట్ల వద్దే ఆగిన బిజెపి ప్రయాణం**
**మోడీ నాయకత్వంపై అప్పడే అనుమానాలు**
**మెజార్టీ ఎన్‌డిఎ పక్షాల చేతిలో ప్రభుత్వ భవితవ్యం**
**ఎన్‌డిఎలో కీలకం కానున్న చంద్రబాబు, నితీశ్ కుమార్**
**ఆచితూచి అడుగులు వేయనున్న కాంగ్రెస్ కూటమి**
**నేడు ఎన్‌డి కూటమి నేతల సమావేశం**

న్యూఢిల్లీ, : సార్వత్రిక ఎన్నికల ఫలితాలు క్రమంగా వస్తున్నాయి. అనూహ్యంగా ఎగ్జిట్ పోల్స్‌ను తలదన్నేలా కాంగ్రెస్ కూటమి దూసుకు వచ్చింది. 200 సీట్లను అధిగమించింది. ఆ పార్టీ ఇప్పడు బలమైన విపక్షంగా అవతరించనుంది. అయితే లోక్‌సభ ఎన్నికల పలితాల సరళిని బట్టి అధికారం ఏర్పాటుకు ప్రజలు ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజార్టీని అందించలేదు. దీంతో మరోమారు సంకీర్ణం దిశగా భారత్ అడుగులు పడనున్నాయి. ఈ క్రమంలో బుధవారం ఎన్‌డిఎ పక్షాల సమావేశానికి బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఏర్పాటు చేశారు. చంద్రబాబు తదితరులను ఆహ్వానించారు. ఎన్నికల్లో బిజెపి నేతలు ప్రధాని మోడీ వారణాసి నుంచి, అమిత్ షా గాంధీనగర్ నుంచి మరోమారు విజయం సాధించారు.



2వ పేజీలో...

## సెక్రటేరియట్ లో రేవంత్ మార్క్... మార్పులు

హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాల్లో నాయకు లు తమకు కలిసిరాని భవనాలకు వాస్తు మార్పులు, చేర్పులు చేయడం సహజమే. సొంత భవనాలు అయితే ఎవరికీ నష్టం ఉండదు. కానీ ప్రజాధనంతో కట్టిన భవనాలకు ఎవరికి అనుకూలంగా వారు మార్పులు చేయడం వాటికి ప్రజాధనం ఖర్చు చేయ డమే చర్చనీయాంశం అవుతు ంది. ఆరు నెలల క్రితం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అంతకుముందు బీఆర్ఎస్ పదేళ్లు అధికా రంలో ఉంది. తనకు పాత సచివాలయం అచ్చిరా దని మాజీ సీఎం కేసీఆర్ తన హయాంలో పాత సచివాలయం కూల్చి కొత్తది నిర్మించాడు.

## దేవుడి స్క్రిప్ట్ రివర్స్



### వైనాట్ 175కు దిమ్మతిరిగే సమాధానం ఒక్క ఛాన్స్ సిఎం జగన్‌కు ప్రజల రిటర్న్ గిఫ్ట్

అమరావతి, : వైనాట్ 175 అన్న జగన్‌కు ప్రజలు గట్టి దెబ్బ కొట్టారు. కేవలం 15 సీట్లకే పరిమితం చేసేలా ఉన్నారు. ప్రతిపక్షహోదా కూడా దక్కకుండా చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ గద్దెనెక్కి ప్రజావేదిక కూల్చివేతతో చేపట్టిన విధ్వంసం..ఐదేళ్లలో అంతాఇంతా కాదు. జగన్ మాటల్లో చెప్పాలంటే... అవును.. అక్షరాలా దేవుడి స్క్రిప్టే..! ఏపీ ఎన్నికల ఫలితాలతో సీన్ మొత్తం రివర్స్ అయిపోయింది..! 2019 ఎన్నికల్లో 23 సీట్లకే టీడీపీ పరిమితం కావడంతో.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలా హేళన చేసిందో.. ఎంతలా కించపరుస్తూ మాట్లాడిందో అందరికీ గుర్తుండే ఉంటుంది..!



## భారీ మెజార్టీతో ఎంపీగా బండి సంజయ్ విజయం

2వ పేజీలో...

కరీంనగర్: కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. 2,25,209 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుపై గెలుపొందారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీలో బండి సంజయ్ కుమార్ కు గెలుపు ధృవీకరణ పత్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అందజేశారు. ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా సజావుగా ముగిసింది. మంగళవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. మొదట బ్యాలెట్ ఓట్లను బండిల్స్ గా చేశారు. ఆ తర్వాత ఓట్లను లెక్కించారు. ఎనిమిదిన్నర గంటల నుంచి ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించారు.



2వ పేజీలో...

## కలిసి రాని రామమందిరం..

లక్నో,:లోక్‌సభ ఎన్నికల వేళ ఉత్తరప్రదేశ్‌పై దేశం లోని ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టి పెడతాయి. దేశం లోని ఏ రాష్ట్రంలోనూ లేనన్ని సీట్లు యూపీలో ఉంటాయి. ఆ రాష్ట్రంలోని 80సీట్లలో వీలైనన్ని ఎక్కు వగాగెలిస్తే దేశంలో సత్తా చాటొచ్చని భావిస్తా యి. అటువంటి యూపీలో ఆధిక్యత సాధించాలని బీజేపీ చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేసింది. అన్నింటి కన్నా ముఖ్యంగా ఆ రాష్ట్రంలోని అయోధ్యలో రామమంది నిర్మాణం బీజేపీని ఎన్నడూ లేనన్ని సీట్లు తెచ్చిపెడు తుందని అందరూ భావించారు.



2వ పేజీలో...

## ఫలితాలతో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

**భారీ నష్టాల్లో కొనసాగిన సెన్సెక్స్, నిఫ్టీ ఒక్కరోజే రూ. 26 లక్షల కోట్ల సంపద ఆవిరి భారీగగా పెరిగిన బంగారం, వెండి ధరలు**

ముంబై, : ఎగ్జిట్ పోల్స్‌కు భిన్నంగా లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే, ఇండియా కూటమిల మధ్య హోరాహోరీ పోరుతో సోమవారం స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఎగ్జిట్ పోల్స్‌తో దూసకుపోయిన మార్కెట్లు ఇప్పుడు ఢమాల్ మన్నాయి. సెన్సెక్స్, నిఫ్టీలు తీవ్ర ఒడిదుడుకులతో సాగుతూ ఇన్వెస్టర్లు భారీ నష్టాలు మిగిల్చాయి. అంచనాలకు విరుద్ధంగా ఎన్డీయే, ఇండియా కూటముల మధ్య భీకర పోరు సాగుతుండటం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది.


## భళా ఓటర్..

**మోదీ కి ప్రధాని పీఠం దక్కేనా..?**

**కౌన్ బనేగా పీఎం!?**

తెలంగాణా క్యాపిటల్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి హైదారాబాద్:

ఉత్కంఠ భరితంగా మారిన ఓటర్ తీర్పు. గత 40 రోజులుగా సాగిన ఎన్నికల ప్రక్రియ మంగళ వారం రోజు ఫలితాలు వెలువడటం తో సస్పెన్స్ కు తెరపడింది. ఎగ్జిట్ ఫలితాల కన్నా ఎగ్జాక్ట్ ఫలితాలు చాలా చాలా విస్తు గొలిపాయి. ఓటర్ తన విజ్ఞతతో సలక్షణమైన తీర్పునిచ్చాడు.



ఎగ్జిట్ పోల్స్ అన్నీ బొక్క బోర్లా పడ్డాయి. ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీతో అధికారం లోకి వస్తుందని పేరు పొందిన సంస్థలన్నీ జోస్యం చెప్పాయి. ఇండియా కూటమికి 150 స్థానాలకంటే ఎక్కువ రావని చెప్పినప్పటికీ వారు అంచనా వేసిన దానికన్నా 100 సీట్లు ఎక్కువగా సాధించి అందరినీ ఆశ్చర్య పరిచింది. మరో వైపు 400 సీట్లకు పైగా గెలుస్తామని నరేంద్రమోదీ ఛాలెంజ్ చేసిన మాటలకు విరుద్ధంగా కేవలం 297 సీట్లను మాత్రమే ఎన్డీయే కూటమి సాధించటం తో బీజేపీ కూటమి శ్రేణులు ఖంగు తిన్నారు. ఇండియా కూటమికి 228 సీట్ల మెజార్టీని కట్టబెట్టి త్రిశంకు స్వర్గంలోకి నెట్టి ఓటర్లు రాజకీయ పార్టీలకు సవాల్ విసిరారు. మెజార్టీ సీట్లను సాధించి ఈ సారి హ్యాట్రిక్ కొడతామని గొప్పలు పలికిన బీజేపీ నాయకులకు ఈ తీర్పు కొంత అసంతృప్తిని మిగిల్చింది. మరో వైపు ఈ సారి అధికార పగ్గాలు చేపడతామన్న ఇండియా కూటమికి కొంత వరకు ఈ ఫలితాలు కొంత ఆశాజనకంగానే ఉన్నాయి.

2వ పేజీలో...


ALPHORES NEET ACADEMY

Makes the NEW HISTORY in NEET-2024 with the National Level Best Marks

Our Academy is De"Sign"ed for Signature victories. It is achieved with great inspiration

NATIONAL LEVEL BEST SCORE 691 / 720 N.HEMANTH



675 K.SUHRUDH RAGHAVA ALL INDIA RANK-CR

671 MARKS V. HASINI

THE EXCELLENT ADMINISTRATOR Dr.V.NARENDER REDDY garu, CHAIRMAN, CONVEYING HEARTY WISHES FOR ATTAINING THE NATIONAL TOP SCORES IN NEET-24

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 650 | 647 | 639 | 619 | 619 | 613 | 613 | 604 |
| D.Poojitha | N.Koushik Reddy | P.Akshara Reddy | V. Srimukhi | Maria Saba | A. Srivardhini | M. Kamalika Preethi | N. Gyanada |

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 598 | 595 | 582 | 579 | 573 | 571 | 566 | 561 | 560 | 560 | 541 | 541 | |
| A.Amarender | B. Hasitha | K. Srividya | Md. Afzan Khan | N.Sai Prathigna | M. Prathima | P. Srinath | Shaik Umra | Tejashwini | Maheen Nazmeen | S. Saketh Patel | Kamalika | |
| 537 | 533 | 533 | 526 | 523 | 522 | 522 | 522 | 522 | 519 | 516 | 515 | 511 |
| Srivennela | Anjana Soumya | B. Amitha | R. Sathwika | Hafsa Riyan | P. Apoorva | B.Krishna Sri | S. Anusha | N. Neethika | Malaha Fathima | D. Roshan Sathwik | A. Nayana Mythri | Nisa Sarwath |
| 509 | 507 | 506 | 501 | 501 | 500 | 499 | 498 | 496 | 496 | 495 | 494 | 494 |
| T. Pearly | A.Sai Nishma | B.Ashritha | Vishal Reddy | Varshitha | A. Archana | Kifah Khatoon | K. Spoorthi | Kavya Sri | D. Dheeraj Yadav | Sriharshini | Ch. Shiva Ganesh | Syeda Azhanawaz Fathima |
| 492 | 491 | 490 | 490 | 489 | 488 | 486 | 486 | 485 | 485 | 484 | 483 | 478 |
| Ch. Nikhil | Mariyan Fathima | Maliha Muskhan | Nishitha | Jyothirmai Reddy | D.Sumagna | Syed Iliyaz Ahmed | E.Jahanavi | R.Swathi | Afifa Samar | P.Sai Harisitha | P. Akshitha | Laxmi bhavana |
| 477 | 477 | 476 | 474 | 469 | 469 | 466 | 465 | 464 | 464 | 464 | 463 | 463 |
| Syed Ayesha Samreen | Sai Shankari | M. Shravya | Vaishnavi | Asna Mahvish | Harsitha | Sana Firdouse | U. Sindhu | P. Nikitha | B.Ashrith Reddy | Abdul Hakeem | Shabhista | Srilakshmi |
| 462 | 461 | 460 | 460 | 458 | 455 | 455 | 454 | 452 | 451 | 451 | 450 | |
| Zeenath Fathima | P. Niharika | Ramsha Koreen | R. Aksitha Sree | K. Akhela | Ch. Srinidhi | Y.Sai Chandu | Vedika | Syeda Madiha Maryam | Noma Aiman | Haniya Falak | N. Srinithya | |

Great to share...130+ ALPHORESIANS are likely to get the MBBS Seats

Congratulations! Excellent Scorers & Thanks to PARENTS & TEAM ALPHORES

Superb Scholarship Scheme — Free Coaching for 450+ Scrorers

Long Term NEET Coaching Starts from 13.06.2024 ADMISSIONS ARE OPEN

HYDERABAD : 90326 66825 I KARIMNAGAR : 91335 88857 I JAGTIAL : 916020 74447 I HANAMKONDA : 91604 27444
MANCHERIAL : 91602 64443 I NIZAMABAD : 9160191444 I NIRMAL : 96524 44414 I ARMOOR : 91604 63444

# దేవుడి స్క్రిప్ట్ రివర్స్



మొదటిపేజీ తరువాయి...

కూడా 20 లోపే సీట్లకు పరిమితం అయ్యే పరిస్థితి అంటే విధి ఎంత విచిత్రమో కదా..! అది కూడా టీడీపీతో కాదు జనసేనతో పోటీ పడి గెలవబోతోందంటే ఎక్కడ్నుంచి పరిస్థితి ఇంకెక్కడికి పడిపోయిందో కదా!. వైఎస్ జగన్ ఎప్పుడూ పైనున్న దేవుడు, ప్రజల ఆశీస్సులే గెలిపిస్తాయని అంటూ ఉంటారు కదా.. ఉన్నాయి కానీ కూటమికే ఇవన్నీ..! బహుశా వైసీపీకి ఈ పరిస్థితి వస్తుందని కలలో కూడా కార్యకర్తలు, పార్టీ నేతలు ఊహించి ఉండరేమో మరి. అందుకే అధికారం వచ్చిందని ఎగిరెగిరి పడితే పరిస్థితి ఎలా ఉంటుంది..? అభివృద్ధి పక్కనెట్టి బటన్ నొక్కుడే పనిగా పెట్టుకుంటే ఇలాగే ఉంటుందని వైసీపీ అధినేతకు బాగా తెలిసొచ్చిందేమో!. ఎక్కడైతే.. అదేనబ్బా బహిరంగ సభలు, సమావేశాలు.. అసెంబ్లీలో వైఎస్ జగన్ అండ్ కో 23.. 23 అని హేళన చేశారో.. ఇప్పుడు అవే వేదికగా టీడీపీ మోతెక్కిస్తుందేమో..! ఇందులో ఎలాంటి సందేహాలు అక్కర్లేదేమో. ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా రచ్చ రచ్చ నడుస్తుండగా.. ఇప్పుడిక తెలుగు తమ్ముళ్ల ధాటి నుంచి వైఎస్ జగన్ ఎలా తట్టుకుంటారో.. ఎదుర్కొం టారో అని వైసీపీ శ్రేణులు కంగారు పడుతున్న పరిస్థితి. ఇవన్నీ కాదు.. వైఎస్ జగన్ నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందా అని.. టీడీపీ కంటే ఎక్కువగా వైసీపీ శ్రేణులు ఎదురుచూస్తున్న పరిస్థితి. ఘోరాతి ఘోర ఓటమిపై ఏం మాట్లాడుతారో వేచి చూడాలి మరి.

తనను ఎదుర్కోలేక పొత్తులు పెట్టుకున్నారంటూ ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఒక్క మంచి పనయినా చేశాడా అని నిలదీశారు. నేరుగా డబ్బులు వేయడమే పాలన అనుకున్నాడు. అంతేకాదు.. ఆ 23లోనూ కొంతమందిని వైసీపీ లాగేసుకోగా మిగిలింది 19 మంది ఎమ్మెల్యేలు మాత్రమే. అయినా సరే ఎక్కడా అదరక బెదరక ఒంటరిగానే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఒంటరిగానే పోరాటం చేశారు. ఇక ఎన్నికల ముందు బీజేపీ, జనసేన పార్టీలతో కూటమిగట్టిన టీడీపీ.. ఊహించని రీతిలో సీట్లు దక్కించుకున్న దంటే మామూలు విషయం కాదు. అది కూడా టీడీపీ నంబర్ వైసీపీకి రావడం అంటే దేవుడి స్క్రిప్ట్ అంటే ఎలా ఉంటుందో కళ్లకు కట్టినట్లుగా సీట్ల రూపంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి బాగానే తెలిసొచ్చినట్లుంది. వైనాట్ 175 అనే ట్రిబుల్ డిజిట్ నుంచి డబుల్ డిజిట్‌కు అది

# ఫలితాలతో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు



మొదటిపేజీ తరువాయి...

మదుపరుల ఊగిసలాట మధ్య మార్కెట్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. బీఎస్‌ఈ సెన్సెక్స్ ప్రస్తుతం 5000 పాయింట్లుపైగా కుప్పకూలింది. పలు కంపెనీల షేర్లు భారీగా నష్టపోయాయి. స్టాక్ మార్కెట్ల పతనంతో ఒక్కరోజే రూ. 26 లక్షల కోట్ల విలువైన సంపద ఆవిరైంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల మధ్య స్టాక్ మార్కెట్‌లో భారీ సందడి నెలకొంది. దీంతో స్టాక్ మార్కెట్‌లో రికార్డు పతనం ప్రభావం బంగారం, వెండి ధరలపై కనిపించింది. స్టాక్ మార్కెట్‌లో గందరగోళం ఏర్పడిన తర్వాత పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడిగా బంగారాన్ని ఎంచుకున్నారు. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. ఈ క్రమంలో ఈరోజు ఫ్యూచర్స్ మార్కెట్‌లో బంగారం ధర దాదాపు రూ.500 పెరిగింది. దీంతో ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,950గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.73,020కి పెరిగింది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.72,870కి చేరుకోగా, 22 క్యారెట్ల పసిడి ధర రూ. 66,800కి చేరింది. మరోవైపు వెండి రేటు కూడా 500 రూపాయలు పెరిగింది. దీంతో నేడు ఢిల్లీలో కిలో వెండి రేటు రూ.94,000కు చేరుకుంది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ. 98500,

ముంబైలో కిలో వెండి ధర రూ. 94,000, చెన్నైలో కిలో వెండి ధర రూ. 98500, కోల్‌కతాలో కిలో వెండి ధర రూ. 94000, కేరళలో కిలో వెండి ధర రూ. 98,500కు చేరింది. అంతర్జాతీయ పరిస్థితులు, అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ ఆధారంగా బంగారం ధర ప్రతిరోజూ నిర్ణయించ బడుతుంది. అందుకు తగ్గట్టుగానే గత కొన్ని నెలలుగా బంగారం ధరల్లో మార్పు కనిపిస్తోంది. చైనా, రష్యా, సహా పలు దేశాలు డాలర్ల బదులు బంగారాన్ని కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవడం వల్ల బంగారం ధర పెరుగుతూ ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరోవైపు బంగారం ధర పెరగడంతో మధ్యతరగతి, నగల వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

# భారీ మెజార్టీతో ఎంపీగా బండి సంజయ్ విజయం

మొదటిపేజీ తరువాయి...

వేరువేరుగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన కౌంటింగ్ హాల్లో ఓట్లను లెక్కించారు. ఉదయమే ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ హాళ్లను జిల్లా కలెక్టర్ సందర్శించి అధికారులకు తగిన సూచనలు సలహాలు చేశారు. ప్రతి రౌండ్ రౌండ్ కు ఆయా నియోజకవర్గాల ఏఆర్వోలు ఫలితాలను ప్రకటించారు. ఈ మేరకు ఎంకోర్ సాఫ్ట్వేర్ లో ఎప్పటికప్పుడు సిబ్బంది నమోదు చేశారు. ఫస్ట్ రౌండ్ నుంచే బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ తన ఆధిక్యతను ప్రదర్శించారు. ప్రతి రౌండ్ రౌండ్ కు ఆదిక్యత పెరుగుతూ వచ్చింది. ఫస్ట్ రౌండ్లో బండి సంజయ్ కుమార్ కు 28, 184 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు 15,716 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు 14, 216 ఓట్లు వచ్చాయి. ఫస్ట్ రౌండ్ లోనే బండి సంజయ్ కు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పై 12,468 ఓట్ల మెజార్టీ సాధించారు. బండి సంజయ్ కు ఒకటో రౌండ్ నుంచి 24 వరకు ప్రతి రౌండ్లో మెజార్టీ పెరుగుతూ వచ్చింది. కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేశారు. కౌంటింగ్ సజావుగా ప్రశాంతంగా సాగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియను తరచూ పరిశీలిస్తూ వేగవంతం చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సందర్భంగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా కలెక్టర్ ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. దీంతో కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సజావుగా సాగింది. బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కు మొత్తం ఓట్లు 5,85,116 వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావ్ కు 3,59, 907 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు 2,82,163 ఓట్లు వచ్చాయి. బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ అభ్యర్థి పై 2.25,209 ఓట్ల మెజారిటీతో భారీ విజయం సాధించారు. కౌంటింగ్ నేపథ్యంలో పోలీసులు పటిష్టమైన భద్రత కల్పించారు. సిపి అభిషేక్ మోహంతి కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించి పోలీసులకు తగిన సూచనలు చేశారు. పాసులు ఉన్న వారిని లోనికి అనుమతించారు. జిల్లా కలెక్టర్ సారథ్యంలో జిల్లా యంత్రాంగం కౌంటింగ్ ప్రశాంతంగా సాగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నది. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా, కౌంటింగ్ అబ్జర్వర్ జి నజ్మా, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు రాజేశ్వర్, రామ్మూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో ఆర్జెడికి కోలుకోలేని దెబ్బ

మొదటిపేజీ తరువాయి...

యూ-టర్న్ రారాజు'గా పేరొందిన బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మరోసారి యూ-టర్న్ తీసుకోబోతున్నారా? సార్వత్రిక ఎన్నికల ముంగిట ఇండియా కూటమిని వీడి ఎన్డీఏలో చేరిన ఆయన.. ఇప్పుడు తిరిగి ఇండియా కూటమిలోకి వెళ్లబోతున్నారా? ప్రస్తుత పరిస్థితుల్ని బట్టి చూస్తే.. ఆ ప్రశ్నకు అవుననే సమాధానాలే రాజకీయ విశ్లేషకుల నుంచి ఎక్కువగా వినిపిస్తున్నాయి. అఫ్‌కోర్స్.. ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ మ్యాజిక్ ఫిగర్‌ని దాటేసిన మాట వాస్తవమే. కానీ.. ఇండియా కూటమికి వచ్చిన స్థానాలు మాత్రం ఎవ్వరూ ఊహించనివి. ఎన్నికల ముందు బీజేపీ హవా ఎక్కువగా ఉండటం చూసి.. ఇండియా కూటమికి కనీసం 150 స్థానాలు కూడా రాకపోవచ్చని అందరూ అంచనా వేశారు. ఎగ్జిట్ పోల్స్ కూడా అవే లెక్కలు చెప్పాయి. ఈసారి ఎన్డీఏ 350కి పైగా స్థానాలతో భారీ విజయం సాధిస్తుందని, ఇండియా కూటమి 150 స్థానాల్లోపే పరిమితం కావొచ్చని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. కానీ.. ఆ అంచనాలకు భిన్నంగా కూటమి దూసుకుపోతోంది. 230 నుంచి 240 స్థానాల్ని కైవసం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్ అయిన 272కు దరిదాపుల్లో ఆ కూటమి ఉంది. ఇలాంటి తరుణంలో.. నితీశ్ కుమార్ తిరిగి ఇండియా అలయన్స్‌లోకి వస్తే, కూటమి విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరు. కొన్ని రోజుల క్రితమే.. ఆర్జేడీ నేత, మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఒక పెద్ద ప్రకటన చేశారు. తన పార్టీని కాపాడుకోవడం కోసం నితీశ్ కుమార్ ఏమైనా చేస్తారని, అందుకోసం జూన్ 4వ తేదీ తర్వాత ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకోవచ్చని కుండబద్దలు కొట్టారు. అంటే.. ఇండియా కూటమిలోకి ఆయన తిరిగి రావొచ్చని పరోక్ష సంకేతాలు ఇచ్చారు. అసలే ఇండియా కూటమి ఏర్పాటులో నితీశ్ కుమార్ అత్యంత కీలక పాత్ర పోషించారు కాబట్టి.. ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఆయన కూటమిలోకి తిరిగొచ్చినా ఆశ్చర్యనపోనక్కర్లేదు. ఒకవేళ అదే జరిగితే మాత్రం.. ఎన్డీఏకు ఆయన గండి కొట్టినట్టే! అప్పుడు ఇండియా కూటమికే గెలుపవకాశాలు ఉంటాయి.

కేవలం నితీశ్ కుమార్ రావడంతో ఇండియా కూటమికి ఆధిక్యం దక్కకపోవచ్చు. కానీ, ఆయన ఇచ్చే ట్విస్ట్‌కి ఇతర ప్రాంతీయ పార్టీలూ ఇండియా కూటమికి మద్దతు ఇవ్వొచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ ఇండియా కూటమి 240 స్థానాల్లో నెగ్గి, అటు జనతాదళ్ (యూ) బిహార్‌లో 13-14 సీట్లు గెలిస్తే.. అప్పుడు ఇండియా కూటమి ఖాతాలోకి 253-254 సీట్లు వచ్చి చేరుతాయి. మరోవైపు.. బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌కి అటుఇటుగా స్థానాల్ని కైవసం చేసుకోవచ్చు. కాబట్టి.. ఇండియా కూటమి గెలవాలంటే, ఇతర ప్రాంతీయ పార్టీల మద్దతు కూడబెట్టుకోవాల్సి వస్తుంది. మరి.. నైల్ రిజల్ట్స్ ఎలా వస్తాయో చూడాలి.

# సెక్రటేరియెట్ లో రేవంత్ మార్క్.. మార్పులు

మొదటిపేజీ తరువాయి...

ఇక ఎమ్మెల్యేలు అయితే.. నియోజకవర్గ కార్యాలయాలు మార్పులు చేయించుకుంటున్నారు. కొంత మంది ఇప్పటికీ తమ కార్యాలయాల్లో అడుగు పెట్టలేదు. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయానికి వాస్తు మార్పులు చేయించడం ఇప్పుడు చర్చనీయాంశమైందికేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ప్రగతి భవన్‌లో, తెలంగాణ భవన్‌లో వాస్తు మార్పులు చేయించారు. సచివాలయం పాతది కూల్చి కొత్తది కట్టించారు. తాజాగా కొత్త సీఎం రేవంత్ కూడా కేసీఆర్ తరహాలోనే వాస్తు మార్పులపై దృష్టిపెట్టారు. పీసీసీ అధ్యక్ష పదవి రాగానే గాంధీభవన్‌కు వాస్తు మార్పులు చేయించారు. ఇప్పుడు కొత్త సచివాలయంలోనూ ఎంట్రీ, ఎగ్జిట్‌లో మార్పులు చేయిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర గీతం, చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులకు నిర్ణయించారు. అయితే.. పలు వివాదాల మధ్యే రాష్ట్ర గీతాన్ని.. ఆవిర్భావ దినోత్సవం రోజున విడుదల చేశారు. కానీ.. తెలంగాణ రాష్ట్ర చిహ్నమైన రాజముద్ర మార్పుపై పెద్ద దుమారం రేగడంతో ప్రజాభిప్రాయానికి వెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. సరిగ్గా ఇలాంటి సమయంలోనే.. ప్రస్తుతం తెలంగాణ సచివాలయంలో మార్పులు, చేర్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించడం ఆసక్తిగా మారుతోంది. తెలంగాణ సచివాలయంలోకి సీఎం రేవంత్‌రెడ్డి కాన్వాయ్ ఎంట్రీ మార్చబోతున్నారు. ఇప్పటివరకు సెక్రటేరియట్ ప్రధాన ద్వారం నుంచి లోపలికి వచ్చిన సీఎం కాన్వాయ్.. ఇకపై వెస్ట్ గేట్ నుంచి లోపలికి ప్రవేశించి.. ఈస్ట్ గేట్ ద్వారా బయటకు వెళ్లనుంది. అటు.. ఐఏఎస్, ఐపీఎస్‌లతోపాటు ఇతర అధికారులు సౌత్ గేటు నుంచి రాకపోకలు సాగించనున్నారు. ఇక.. రేవంత్.. సీఎం అయ్యాక తొలిసారి వాస్తు మార్పులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇప్పటికే.. సెక్రటేరియట్‌లోని సీఎం కార్యాలయం 6వ అంతస్తు నుంచి 9వ అంతస్తుకు మారింది.

దానికి అనుగుణంగానే.. ప్రస్తుతం సెక్రటేరియట్‌లోని 9వ అంతస్తులో పనులు కొనసాగుతున్నాయి. దాంతోపాటు.. సచివాలయంలో రేవంత్ ప్రభుత్వం మరికొన్ని మార్పులు చేయించనున్నట్లు తెలుస్తోంది. సీఎం ఇప్పటి వరకు మెయిన్ గేట్ నుంచి సచివాలయంలోకి ఎంట్రీ ఇచ్చారు. కానీ, ఇక నుంచి వెస్ట్ గేట్ నుంచి సీఎం కాన్వాయ్ ఎంట్రీ ఉంటుంది. నార్త్ ఈస్ట్ గేటు నుంచి ఎగ్జిట్ ఉంటుంది. ఇక ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు సౌత్ గేట్ నుంచి ఎంట్రీ ఇవ్వనున్నారు. ఇప్పటికే అధికారులు దీనిపై కసరత్తు చేస్తున్నారు.ఇక మాజీ సీఎం తన లక్కీ నంబర్ ప్రకారం 6వ అంతస్తులో తన కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడు రేవంత్ తన కార్యాలయాన్ని 9వ అంతస్తులోకి మార్చుకున్నారు. తాజాగా ఈ రెండు అంతస్తులోనూ వాస్తు మార్పులు చేయిస్తున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని మార్పులు ఉంటాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

# కౌన్ బనేగా పీఎం!?

మొదటిపేజీ తరువాయి...

ఈ ఎన్నికల్లో ఉత్తరాది కన్నా ఎక్కువగా దక్షిణాది పైనే బీజేపీ ప్రచారం చేసింది. అందుకు తగ్గట్టు పావులు కదుపుతూ ప్రాంతీయ పార్టీలతోనూ పొత్తులు కుదుర్చుకుంది. ముఖ్యంగా మోడీ ఇమేజ్ ను కీలకంగా ప్రచారం చేశారు. మహిళలు,యువత,రైతులు, పేదలు, వికసిత భారత్, రామమందిరం లక్ష్యంగా ప్రచారం చేశారు. అయినప్పటికీ వారు ఆశించిన 350 పై చిలుకు ఎంపీ స్థానాలు పొంద లేక పోయారు. బీజేపీ ఎక్కువగా ఆశలు పెట్టుకున్న రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో అనుకున్న మెజార్టీ సీట్లను బీజేపీకూటమి సాధించుకోలేక పోయింది. ఉత్తర ప్రదేశ్ లో సమాజ్ వాదీ పార్టీ తన సత్తాను చాటింది. రామాలయం ఉన్న అయోధ్య నియోజక వర్గం లో సమాజ్ వాదీ గెలిచింది. రాయ్ బరేలి, అమేధీ లో కాంగ్రెస్ విజయం సాధించింది. మొత్తం మీద ఉత్తరాదిలో బీజేపీ తన సత్తాను చాటుకోలేక పోవటంతో అనుకున్న ఫలితాలను పొంద లేక పోయింది.

**ప్రధాని ఎవ్వరు అవుతారు..?**

ముచ్చటగా మూడో సారి ప్రధాని అవుతానని ఆశలు పెట్టుకున్న నరేంద్రమోదీ కి ఆ ఆశలు ఆడియాసలు గానే అయ్యే అవకాశం కనిపిస్తున్నది. ఇందుకు బలమయిన కారణం బీజెపి సొంతంగా మెజార్టీ సాధించక పోవటమే. ఎన్డీఏ మిత్ర పక్షాలు సహా బీజేపీ లోని కొందరు ప్రధాన నేతలు మోదీ ప్రధానిగా ఉండటం పై అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. గతంలో బీజేపీ రెండు సార్లు మ్యాజిక్ సీట్లు సాధించటంతో ఎన్డీయే లోని పార్టీలు నోరు మెదప లేక పోయాయి. కానీ ఈ సారి బీజేపీ బలం 240కే పరిమితం కావటంతో మిత్ర పక్షాలు తమ అసంతృప్తిని వ్యక్తం చేసే అవకాశాలు ఉన్నాయి. గతంలో ఎల్ కే అద్వానీ ప్రధాని కాకుండా చంద్రబాబు అడ్డుకున్న విషయం తెలిసిందే. ఆ సమయంలో అటల్ బిహారే వాజపేయికి ఆ అవకాశం దక్కింది. ప్రస్తుతం కూడా చంద్రబాబు కీలకంగా మారటం తో మోదీ కి ఆ అవకాశం వస్తుందో, రాదోనని చర్చ సాగుతోంది. గతంలో మోదీ గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం గా వున్నారు. ఆ సమయంలో మోదీ ఏపీ పర్యటనకు రాకుండా చంద్రబాబు అడ్డుకున్న విషయం తెలిసిందే.

**గడ్కరీ ప్రధాని అవుతారా..!**

నితిన్ గడ్కరీ ఆర్ఎస్ఎస్ కు అతి సన్నిహితమైన వ్యక్తి. మోదీ తర్వాత ప్రధానమంత్రి పదవి రేసులో ఉన్న వ్యక్తి. 2019 లో లోకసభ ఎన్నికల్లో బీజేపీ కి సొంతంగా మెజార్టీ రాకుంటే ఎన్డీఏ ప్రధానిగా గడ్కరీ పేరును ప్రతిపాదించేందుకు బీజేపీ అధిష్టానం సిద్ధమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో బీజేపీ కి 303 సీట్లు రావటంతో మోదీ ప్రధానమంత్రి పదవిని పొందగలిగారు. అయితే ఈ సారి గడ్కరీకి రావచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**చంద్రబాబు చక్రం తిప్పుతారా..?**

గతంలో ఎన్డీఏ కూటమిలో చక్రం తిప్పిన చంద్రబాబు ఈ సారి చాలా కీలకం గా మారే పరిస్థితులు ఉన్నాయని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. మరో వైపు ఇండియా కూటమి ట్రబుల్ షూటర్లుగా ఉన్న డీకే శివకుమార్, శరద్ పవార్ కూడా ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకే రంగంలోకి దిగినట్లు గా వార్తలు వస్తున్నాయి. ఈ మేరకు వారు టీడీపీ, జేడీయూ నేతలతో మంతనాలు జరుపుతున్నారు. అటు చంద్రబాబు, నితీష్ కుమార్ తో వారు చర్చిస్తున్నట్లు వార్తలు గుసగుస మంటున్నాయి. సో ప్రధాన మంత్రిగా ఎవ్వరికి అవకాశం వస్తున్నదో నని దేశ ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు అస్పష్టం

మొదటిపేజీ తరువాయి...

రాహుల్ గాంధీ వయనాడ్‌తో పాటు, రాయబరేలీలో కూడా ఘన విజయం సాధించారు. కేంద్రమంత్రులు పలువురు విజయం సాధించారు. తెలంగాణలో కిషన్ రెడ్డి సహా మొత్తం బిజెపి 8 సీట్లను కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ ఎక్కడా ఒక్కటంటే ఒక్క సీటును కూడా గెలవలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బిజెపికి సీట్లు పెరిగినా..మ్యాజికి ఫిగర్‌కు చేరుకోలేకపోయింది. గతంలో బిజెపికి సంపూర్ణ మెజార్టీ ఇచ్చిన ప్రజలు ఈ దఫా మ్యాజిక్ ఫిగర్ 272కు దూరంగా ఉంచారు. ఎన్‌డిఎ పక్షాలతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసేలా తీర్పును కట్టబెట్టారు. ఎన్‌డిఎ పక్షాలు ఇప్పుడు కీలక భూమికను పోషించనున్నాయి. ఇందులో ఎపికి చెందిన చంద్రబాబు, బీహార్‌కు చెందిన నితీశ్ కుమార్ కిలకంగా మారారు. వీరు బేషరతుగా మద్దతు ఇస్తేనే ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడనుంది. మరోవైపు కాంగ్రెస్ కూడా ఎన్‌డిఎలోని పార్టీలను దువ్వే ప్రయత్నాలు చేస్తోంది. అదే జరిగితే కాంగ్రెస్ కూడా ప్రభుత్వ ఏర్పాటులో ముందుండే ఛాన్స్ ఉంది. తాజా ఫలితాలను బట్టి ఎన్‌డి పక్షాలకు 296 సీట్లు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఇండియా కూటమికి 201 సీట్లు, ఇతరులకు 56కు పైగా సీట్లు వచ్చే ఛాన్స్ ఉంది. ఒక్క సీటు గెలిచిన ఎంఐఎం లాంటి వారు కూడా ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటులో కీలకం కాబోతున్నారు. ఈ క్రమంలో మోడీ నాయకత్వంపై అప్పుడే అనుమానాలు మొదలయ్యాయి. బిజెపితో పాటు, ఎన్‌డిఎ పక్షాల్లోనూ మోడీ పట్ల అంత సానుకూలత కనిపించడం లేదు. బిజెపి తమ ప్రధాని అభ్యర్థిని మార్చుకుంటే తప్ప ఎన్‌డిఎ పక్షాలు మద్దతు తెలిపే అవకాశాలు కనిపించడం లేదు. దేశ భవిష్యత్‌ను నిర్దేశిరచే ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఫలితాలూ వచ్చేశాయి.. కానీ, ఇక్కడే పెద్ద ట్విస్ట్ ఇచ్చారు ఓటర్లు. ఎవరికీ పూర్తిస్థాయి మెజార్టీ ఇవ్వకపోవడంతో.. మళ్లీ సంకీర్ణ సర్కార్ అనివార్యమైంది. దీంతో అసలు చర్చ ఇప్పుడే ప్రారంభమైంది. ఇంతకాలం మోదీ 3.0 సర్కార్ వస్తుందని అంతా అనుకున్నా.. సీన్ రివర్స్ అయ్యింది. ఎగ్జిట్ పోల్స్ మోదీ నామం జపించినా.. అవన్నీ ఉత్తిదే అని తేలింది. 340, 350, 370, 400 ఇలా ఒక్కో ఎగ్జిట్ పోల్ ఒక్కో నెంబర్ ప్రకటించాయి. కానీ.. ఎగ్జాక్ట్ పోల్స్ వచ్చాక గానీ.. అసలు విషయం బయటపడింది. ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సంగతి అటుంచితే.. ఎన్డీయే కూటమి మొత్తానికి కలిపి 295 సీట్లు దాటే పరిస్థితి కనిపిస్తలేదు. అదే సమయంలో ఇండియా కూటమి 230 సీట్ల వరకు గెలుచుకునే అవకాశం కనిపిస్తోంది.

# కలిసి రాని రామమందిరం..

మొదటిపేజీ తరువాయి...

ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ గట్టి సవాలును ఎదుర్కొంటోంది.సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ 'భారత కూటమి' 44 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, ఎన్డీఏ మాత్రం 35 స్థానాల్లోనే ప్రభావం చూపగలిగింది. 2014, 2019 ఎన్నికల్లో ఏకంగా 71, 62 స్థానాలతో సత్తాచాటిన ఎన్డీఏ ఈ సారి రామమందిరాన్ని నిర్మించిన ఘనత ఉన్నప్పటికీ గతంలో కంటే చాలా తక్కువ స్థానాల్లో గెలుస్తుండడం గమనార్హం.లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో రామమందిరం అంశం నిర్ణయాత్మకంగా మారుతుందని బీజేపీ అనుకుంది. 1980 దశకం నుంచి బీజేపీ ఎన్నికల్లో ఆ అంశంపై హామీలు ఇస్తూనే ఉంది. చివరకు అయోధ్యలో రామ మందిర నిర్మాణ కల ప్రధాని మోదీ హయాంలో నెరవేరింది. దీంతో ఈ సారి బీజేపీకి 75 స్థానాలకు మించి వచ్చినా ఆశ్చర్యం లేదని బీజేపీ మద్దతుదారులు భావించారుయూపీలోనే కాదు దేశం మొత్తం రామమందిర నిర్మాణ ప్రభావం ఉంటుందని అనుకున్నారు. దేశంలోనూ ఒంటరిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజారిటీ బీజేపీకి రాలేదు. సమాజ్ వాదీ పార్టీకి చెందిన అఖిలేశ్ యాదవ్ 'యూపీ బిడ్డ' అనే నినాదమే బాగా ప్రభావం చూపింది. ఇక యూపీలో మాయావతికి చెందిన బీఎస్పీ ఏ మాత్రం ప్రభావం చూపించలేకపోతోంది

## సంపాదకీయం

బుధవారం, జూన్ 5, 2024

# అగ్నిపథంతో యువతకు నిరాశే..!

నాలుగేళ్ల తర్వాత 25% యోగ్యులు 4 ఏళ్ల సేవను కోల్పోయి కొనసాగుతారు. 75% అయోగ్యులు ఇంటికి పోతారు. నియామకంలో అయోగ్య లుంటారా? ఈ 75% అగ్నివీరులు భావితరాల్లో ఆత్మగౌరవాన్ని నింపుతారట! బిజెపి కార్యాలయాల భద్రతా సిబ్బందిగా అగ్నివీరులకు ప్రాధాన్యత నిస్తామని బిజెపి ప్రధాన కార్యదర్శి కైలాశ్ విజయవర్గీయ గర్వించారు. ఇదీ అగ్నివీరులకు బిజెపి గౌరవం. సంఘ్ స్వభావులు సైన్యంలో కొనసాగుతారు. బయటికొచ్చేవారు సంఘ్ ధర్మసేన, బజరంగ్ దళాల శిక్షకులు, సభ్యులు అవుతారు. తాత్కాలిక సైన్యం అపాయమని పలువురు పూర్వ సైన్యాధికారులు హెచ్చరించారు. అధికారానికొస్తే అగ్నిపథ్‌ను రద్దు చేస్తామంది కాంగ్రెస్. రెట్టలావు కోపంతో రెచ్చిపోయారు మోడీ. సైన్యాన్నే కించపర్చారని వక్తించారు. మోడీ సర్కారు 14 జూన్, 2022న ప్రకటించిన 3.5 ఏళ్ల కురచకాల కొత్త ఒప్పంద సేనా నియామక పథకానికి అగ్నిపథ్ అని, సైనికులకు అగ్నివీరులని పేర్లు పెట్టింది. గుజరాత్ ప్రచారకర్త, సిని నటుడు అమితాబ్ దీక్షిత్ తండ్రి హరివంశరాయ్ దీక్షిత్ (బచ్చన్ ఆయన కలం పేరు) 'అగ్నిపథ్' హిందీ కవిత రాశారు. 1990లో అదే పేరుతో దాన్ని సినిమా తీశారు. అమితాబ్ అభిమానులను ఆకర్షించడానికి తాత్కాలిక సైన్యానికి అగ్నిపథ్ పేరు పెట్టారు. పెన్షన్ ఖర్చు తగ్గింపు అగ్నిపథ్ లక్ష్యం. ప్రభుత్వ పెన్షన్ కు 20 ఏళ్ల, పూర్తి పెన్షన్‌కు 33 ఏళ్ల సేవ తప్పనిసరి. సిపాయి 20 ఏళ్లకు రిటైరైతే అర్హత పెన్షన్‌ను 20/33 తో గుణించి పెన్షన్‌ను నిర్ణయిస్తారు. ఉపయుక్త పెన్షన్ 30.3% కు పడిపోతుంది. ప్రజా ప్రతినిధులు ఒక్క రోజు చేసినా జీవితాంతం పెన్షన్ వస్తుంది. 790 ఎంపిలు, 4,121 ఎం.ఎల్.ఎ.లు, 454 ఎం.ఎల్.సి.లు, లెక్కల్లో లేని పలువురు మాజీ, పూర్వ సభ్యులు, 4,575 మంది ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు పెన్షన్ తీసుకుంటున్నారు. ఎంపిల కనీస పెన్షన్ రూ. 25 వేలు. ప్రతి ఏడాది సేవకు రూ.2 వేలు కలుస్తుంది. ఒక వ్యక్తి ఎంపిగా, ఎంఎల్ఏగా, ఎంఎల్‌సిగా చేస్తే 3 పెన్షన్లు వస్తాయి. మంత్రికి మంత్రి జీతం, ఎంఎల్ఎ, ఎంఎల్‌సి, ఎంపి జీతం, పెన్షన్ మూడూ వస్తాయి. ఒక సభ్యునికి పెన్షన్, జీతం రెండూ ఇస్తారు. సభకు హాజరేకాని నటులు చిరంజీవి, రేఖ, వైజయంతిమాల, క్రీడాకారుడు తెండూల్కర్, పలువురు పారిశ్రామికవేత్తలు పెన్షన్లు తీసుకుంటారు. నట–రాజకీయ తమిళనాడు పూర్వ ఎంపి ఆర్. శాంతకుమార్ ఒక్కరే పెన్షన్ నిరాకరించారు. ఎంపిల జీతభత్యాల, పెన్షన్ల పద్ధతి న్యాయ సమ్మతమని 2018లో మోడీ సర్కారు సుప్రీం కోర్టుకు చెప్పింది. సైన్య యౌవనం అగ్నిపథ్ మరో లక్ష్యం. నేటి 32 ఏళ్ళ సగటు కంటే అగ్నిపథ్ ఇచ్చే 26 ఏళ్ల సగటు ప్రయోజనం ఎంత? యువత, అనుభవజ్ఞుల నిష్పత్తిని క్రమేపీ 1:1 చేస్తారట. యుద్ధంలో శిక్షణ, అనుభవం, నైపుణ్యం ప్రధానం. నేటి 1.5 ఏళ్ల శిక్షణ కంటే 6 నెలల శిక్షణ సామర్థ్యాన్ని పెంచలేదు. మూడో వంతు శిక్షణతో వృత్తి నైపుణ్య ప్రత్యేక సాధన లేని సైనికులు బ్రహ్మోస్, పినాక, వజ్ర వంటి అత్యాధునిక ఆయుధాలను వాడలేరు. పాకిస్తాన్, చైనాల దొంగ దాడులను ఎదుర్కోలేరు. అభిమన్య అగ్నివీరులు చక్రవ్యూహాన్ని ఛేదించలేరు. అనుభవ అవసరాన్ని ప్రభుత్వం గుర్తించ లేదు. ఉపాధి కల్పన అగ్నిపథ్ మరో మేలని రాజకీయ ప్రకటన. ఇది నిరుద్యోగాన్ని తగ్గించి, ఆర్థిక స్థిరత్వాన్ని పెంచి, సమగ్రాభివృద్ధిని సాధిస్తుందట! 50 కోట్ల నిరుద్యోగంలో 50 వేల తాత్కాలిక ఉద్యోగాలు ఇంత పని చేస్తాయా? కోవిడ్ సాకుతో ఆపిన ఖాళీలు 1.3 లక్ష. అగ్నిపథ్ దాకా ఏడాదికి 65 వేల ఉద్యోగాలిచ్చారు. అగ్నిపథంలో మొదటి ఏడు 46 వేలు, మరుసటి ఏడాది నుండి 50 వేల మందిని నియమిస్తామన్నారు. దీంతో ఉపాధి ఏడాదికి 15 వేలు తగ్గింది. కుల మత ప్రాంత ఆధారిత నియామకాలు రద్దవుతాయని అభాండ ప్రకటన. ప్రభుత్వం ప్రస్తావించిన రెజిమెంటల్ పద్ధతి బ్రిటిష్ ప్రభుత్వం యోచించి చేసింది. 75 ఏళ్ల నుండి ఈ పద్ధతి ప్రయోజనాలను గుర్తించారు. రెజిమెంట్ల, యూనిట్/ సబ్ యూనిట్ల పొందిక యుద్ధంలో ప్రధాన ప్రేరణ. వీటిలో కుల మత ప్రాంత ప్రసక్తి లేదు. ప్రతి రెజిమెంటులో అన్ని కుల మతాల దేశ వ్యాప్త పౌరులను నియమిస్తారు. బ్రిటిష్ వారు ప్రాంతాలకు, ప్రాంతీయ నాయకులకు ప్రాధాన్యతనిచ్చి ప్రాంతీయ గౌరవాన్ని పెంచారు. అదే గౌరవాన్ని రెచ్చగొట్టి మన సైనికులతోనే స్వతంత్ర సమర వీరులను కొట్టించారు. బ్రిటిష్ సైన్యంలో కశ్మీర్ పదాతి దళంలో తక్కువ స్థాయి వారికి, మరాఠా మహర్ (షెడ్యూల్డ్ కులం)లకు ప్రత్యేక దళాలుండేవి. స్వతంత్ర భారత సైన్యంలో వీటిని తగ్గించారు. అనేక దేశాల్లో తాత్కాలిక సైన్యముందని సర్కారు వాదన. మోడీ నమూనాగా తీసుకున్న ఇజ్రాయిల్ సైన్యంలో ఐచ్ఛిక, నిర్బంధ రకాల సైన్యముంది. ఇజ్రాయిల్ నిర్బంధకాలం మగాళ్ళకు 30 నెలలు, స్త్రీలకు 22 నెలలు. దక్షిణ కొరియా పదాతి, నావికా, వైమానిక దళాలకు వరుసగా 21, 24, 25 నెలలు. చైనా, అమెరికాల నిర్బంధ కాలం 2 నుండి 8 ఏళ్ళు. రష్యా, బ్రెజిల్ లలో ఇది 12 నెలలు.

## బండి సంజయ్ గెలుపుపై...
# నాయకుల సంబురాలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** లోక్ సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ భారీ మెజారిటీతో విజయం సాధించడం పట్ల ఆ పార్టీ నాయకులు హర్షంవర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రామడుగు మండలంలోని గోపాల్ రావు పేటలో మంగళవారం బిజెపి పార్టీ నాయకులు స్టేట్ కౌన్సిల్ మెంబర్ జిన్నారం విద్యాసాగర్ ఆధ్వర్యంలో బాణ సంచాలను పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పొన్నం శ్రీనివాస్, నరేష్, ఐలయ్య, రాజు, మహేందర్ రెడ్డి తదితరు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సంబరాలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడంతో మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కరీంనగర్ నియోజక పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు అన్నాడి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజనరీ గల నాయకుడని, నాలుగవ సారి ముఖ్యమంత్రి గా అధికారం చేపట్టబోవడం ఆయన పరిపాలన దక్షతకు నిదర్శనం అన్నారు. పార్టీ నాయకుల, కార్యకర్తల కృషి అమోఘం అన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లోజి, కేతిరెడ్డి మల్లారెడ్డి, ఇస్మాయిల్, దొమ్మాటి లక్ష్మణ్, ఏర్రోజు కిషన్ వెంకటి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యవేక్షణ లోపం.... కస్టమర్లకు శాపం....

### - ఇష్టానుసారంగా సూపర్ మార్కెట్ల నిర్వహణ
### - పట్టించుకోని సంబంధిత అధికారులు



రోడ్డుపైనే పార్కింగ్ చేసి ఉన్న వాహనాలు



ఆర్టీసీ బస్సు వెళ్లకుండా అడ్డుపెట్టిన పార్కింగ్ వాహనాలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామం మండలం కాకున్నా వ్యాపార వాణిజ్యపరంగా ఎంతో అభివృద్ధి చెందింది. దాదాపు 40 గ్రామాలకు ప్రధాన కూడలిగా నిలిచింది. దీనికి తోడుగా గ్రామంలో పెద్ద వ్యాపారస్తులు సైతం పెట్టుబడులు పెట్టడానికి వెనకాడడం లేదంటే ఈ గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పుకోవాలి. ఇది ఇలా ఉండగా గ్రామంలో కిరాణ షాపులు మారుమూలన పడగా వాటిని తలదన్నేలా సూపర్ మార్కెట్లు ఎటువంటి సేఫ్టీ పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఒక సూపర్ మార్కెట్ పెట్టాలంటే పార్కింగ్, ఫైర్ అండ్ సేఫ్టీ ఎంతో అవసరం. కానీ ఈ గ్రామంలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారంటే ఈ వ్యాపారులకు ఎవరు చేతులు కలిపారన్నదే అంతుచిక్కకుండా ఉన్నది. దీనికి తోడుగా అధికారులు సైతం వంత పాడుతున్నారని కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుంది. సూపర్ మార్కెట్ల ముందు పార్కింగ్ లేక రోడ్డుపైనే వాహనాలు నిలపడంతో అటువైపుగా వచ్చే వాహనాలు సైతం చూడకుండా వెళ్తే ప్రమాదం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకు తోడు సూపర్ మార్కెట్లు కనీస రూల్స్ పాటించకుండా ఇష్టానుసారంగా నడపడంతో పర్యవేక్షణ లోపం కస్టమర్లకు, వాహనదారులకు శాపంగా అనిపిస్తుంది. ఇకనైనా అధికారులు ప్రమాదం వరకు చూడకుండా రూల్స్ కు వ్యతిరేకంగా నడుపుతున్న సూపర్ మార్కెట్లపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇందులో విచిత్రం ఏమిటంటే ఇంత పెద్ద ఎత్తున సూపర్ మార్కెట్ల వ్యాపారం కొనసాగుతున్న కొలతలు తూనికల శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడం కొసమెరుపు..

# ఆపన్న హస్తం కోసం యువకుని వేడుకోలు

### - రెండు కిడ్నీలు చెడిపోయి దీనావస్థలో రాజు



కిడ్నీలు చెడిపోయి ఆస్పత్రిలో చికిత్స పొందుచున్న యువకుడు రాజు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:** రెండు కిడ్నీలు చెడిపోయి ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న అభాగ్య యువకుని దీనగాథ ఇది. వివరాల్లోకి వెళితే ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన చుక్క రాజు (27)ది రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేద కుటుంబం .కొద్దీ రోజులు ఆటో నడుపుతూ, పెట్రోల్ బంక్ లో పని చేస్తూ జీవిత నావ కొనసాగించగా ఇప్పుడు రెండు కిడ్నీ లు చెడిపోవడం తో అతనికుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో కి నెట్టబడింది. అతనికి భార్య, 20 నెలల చిన్న పాప ఉంది. ఇటీవల అనారోగ్యానికి గురయి ఆస్పత్రి కి వెళితే రెండు కిడ్నీలు చెడిపోయినట్లు తెలియడం తో ఆస్పత్రిలో జాయిన్ అయి డయాలిసిస్ తో బ్రతుకు నెట్టుకొస్తున్నాడు. అతనికి ఒక కిడ్నీ మార్పిడి చేయాలని డాక్టర్ తెల్పడంతో దాతల కోసం ఎదురు చూస్తున్నాడు. అలాగే ఇతనిది పేద కుటుంబం కావడంతో ఆస్పత్రి ఖర్చులకోసం దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని అతని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నానరు. ప్రభుత్వం కూడా స్పందించి రాజు వైద్యానికి అయ్యే ఖర్చును భరించి చికిత్స అందించాలని అతని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# తెలంగాణలో జాతీయ పార్టీలదే హవా..

హైదరాబాద్, : తీవ్ర ఉత్కంఠ నడుమ కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకుంది. అసెంబ్లీ ఎన్నికల పరిణామాలతో అలర్ట్ అయిన పార్టీలు పార్లమెంట్ ఎలక్షన్‌లో డబుల్ డిజిట్‌ను టార్గెట్‌గా పెట్టుకున్నాయి. ఎన్నికల ప్రచారంలో 10 స్థానాలకు పైగా గెలుపే లక్ష్యంగా పని చేశాయి. కానీ, ఏ పార్టీ కూడా ఈ టార్గెట్‌ను రీచ్ కాలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో ఊపు మీదున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే హవాను కొనసాగించాలని అనుకుంది. 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా అడుగులు వేసింది. బలమైన అభ్యర్థులను ఏరికోరి బరిలో నిలిపింది. కొన్ని స్థానాల్లో గెలుపు అంచనా ముందే వేసినా, మరికొన్నిచోట్ల కష్టపడితే డబుల్ డిజిట్ కచ్చితంగా అందుకోవచ్చని అనుకుంది. ఢిల్లీ నుంచి పార్టీ పెద్దలను పట్టుకొచ్చి విస్తృతంగా ప్రచారం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ తప్పులను ఎత్తిచూపుతూ, కాంగ్రెస్ గెలుపు అవసరాన్ని వివరిస్తూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ శ్రేణులు కూడా ఎంతో ఉత్సాహంగా ప్రచారం చేసి అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డారు. కానీ, అనుకున్న 14 సీట్ల టార్గెట్‌ని మాత్రం రీచ్ కాలేకపోయింది కాంగ్రెస్. దెబ్బ తిన్న పులి తిరిగి పంజా విసిరితే తట్టుకోలేరంటూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ గురించి తెగ ఊదరగొట్టాయి బీఆర్ఎస్ వర్గాలు. పార్లమెంట్ ఎన్నికలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాయి. 5 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని ఇటు మీడియా ముందు, అటు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశాయి. 12 సీట్లలో గెలుస్తామని కేసీఆర్ కూడా ధీమాగా చెప్పారు. బస్సు యాత్ర పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఏదో తిట్టామన్నట్టుగా బీజేపీపై విమర్శలు చేసి యాత్రను మమ అనిపించారు. చివరకు 12 కాదు కదా, ఘోర పరాజయాన్ని చవి చూశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ షేర్ పెంచుకుంది బీజేపీ. జాతీయ అంశాలే కీలకంగా ఉండే పార్లమెంట్ ఎన్నికల్లోనూ 10–12 సీట్లను టార్గెట్‌గా పెట్టుకుని పని చేసింది. మోదీ, అమిత్ షా, నడ్డా ఇలా జాతీయ నేతలంతా తెలంగాణకు క్యూ కట్టి ప్రచారం చేశారు. ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినదించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను తిట్టిపోశారు. కానీ, టార్గెట్‌ను మాత్రం అందుకోలేకపోయారు. డబుల్ డిజిట్‌కు తక్కువగానే సీట్లను సాధించారు. కానీ, పెరిగిన ఓట్ షేర్ బీజేపీకి బూస్టప్ అని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా మూడు ప్రధాన పార్టీల డబుల్ డిజిట్ ఆశ నెరవేరలేదు. మరోవైపు తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో పోరు హోరా హోరీగా సాగుతోంది. ముఖ్యంగా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీకు, బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత ఇద్దరూ బరిలో నిలిచారు. అయితే ఇప్పటి వరకూ జరిగిన కౌంటింగ్లో రెండు సార్లు మాధవీలత అసదుద్దీన్ పై ఆధిక్యలోకి రావడం విశేషం. 12 రౌండు ముగిసే సమయానికి మాధవీలత కంటే అసదుద్దీన్ అధిక్యంలో కొనసాగారు. చివరి వరకు ఫలితం ఉత్కంఠగా సాగింది. ఒకానొక సమయంలో 33వేల ఓట్ల మెజార్టీతో అసదుద్దీన్ కు ఓట్లకు కాస్త దగ్గరగా వచ్చారు మాధవీలత. కానీ చివరి రౌండులో అసదుద్దీన్ విజయం సాధించారు. ఇక అసదుద్దీన్ రాజకీయ నేపథ్యం చూస్తే.. హైదరాబాద్ నియోజకవర్గంలో 1984 నుండి ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉన్నారు.

# కేఎల్ శర్మ నుంచి యూసుఫ్ పఠాన్ వరకూ.. కేంద్ర మంత్రులు.. మాజీ మంత్రులను మట్టి కరిపించిన జెయింట్ కిల్లర్స్ వీరే..!

న్యూఢిల్లీ: గత దశాబ్ద కాలంగా దేశ రాజకీయాల్లో ఆధిపత్యం ప్రదర్శించిన బీజేపీ.. 2024–లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటున్నది. బీజేపీ సారధ్యంలోని ఎన్డీఏ కూటమి తిరిగి అధికారం చేపట్టే అవకాశాలు ఉన్నా.. తక్కువ అంచనా వేసిన కాంగ్రెస్ పార్టీ సారధ్యంలోని ఇండియా కూటమి అనూహ్య ఫలితాలు సాధించింది. అధికార బీజేపీకి గట్టి సవాల్ విసిరింది. సుదీర్ఘంగా సాగిన ఎన్నికల్లో ప్రముఖులు మట్టికరిచారు.



**అమేథీ జెయింట్ కిల్లర్ కిశోర్‌లాల్ శర్మ**

ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నుంచి గత ఎన్నికల్లో తొలిసారి ప్రాతినిధ్యం వహించిన కేంద్ర మంత్రి, బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ ఓటమి బాటలో ఉన్నారు. గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా ఉన్న కిశోర్ లాల్ శర్మ విజయానికి చేరువలో ఉన్నారు. 25 ఏండ్ల తర్వాత తొలిసారి అమేథీ నుంచి గాంధీయేతర నేత పోటీ చేసి గెలవడం గమనార్హం.

**బారాముల్లాలో ఫరూఖ్ అబ్దులాకు ఓటమి**

జమ్ముకశ్మీర్ రాజకీయాల్లో తొలి నుంచి కీలక పాత్ర పోషించిన నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లా ఓటమిని అంగీకరించారు. బారాముల్లా నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన షేక్ అబ్దుల్ రషీద్ అలియాస్ ఇంజినీర్ రషీద్ గెలుపొందారు. ఇంజినీర్ రషీద్‌ను 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా అభినందించారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు.

**మెహబూబాపై ఆధ్యాత్మిక నేత మియాన్ అల్తాఫ్ అహ్మద్ గెలుపు**

బకేర్వాల్, గుజ్జర్ సామాజిక వర్గాల నుంచి ఆధ్యాత్మికనేతగా పేరొందిన మియాన్ అల్తాఫ్ అహ్మద్.. అనంత నాగ్ స్థానం నుంచి విజయం సాధించారు. పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ) అధ్యక్షురాలు, జమ్ముకశ్మీర్ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ పై ఆయన గెలుపొందారు.

**భూపేష్ భాఘేల్‌ను మట్టి కరిపించిన సంతోష్ పాండే**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాజ్‌నందన్‌గావ్ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహించిన బీజేపీ అభ్యర్థి సంతోష్ పాండే.. మాజీ సీఎం భూపేష్ బాఘేల్ మీద విజయం సాధించారు. మూడు దశాబ్దాలకు పైగా బీజేపీకి గట్టి పట్టు ఉన్న స్థానంగా రాజ్‌నందన్‌గావ్ నుంచి భూపేష్ బాఘేల్ ఓటమి పాలవ్వడం కాంగ్రెస్ పార్టీకి నిరాశనే మిగిల్చింది.

**బహరాంపూర్ నుంచి అధీర్‌కు యూసుఫ్ పఠాన్ చెక్**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బహరాంపూర్ లోక్ సభ స్థానం నుంచి వరుసగా ఐదుసార్లు గెలుపొందుతూ వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌదరికి తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి.. రాజకీయ అరంగ్రేటం చేసిన యూసుఫ్ పఠాన్ చెక్ పెట్టారు. సుదీర్ఘకాలంగా అధీర్ రంజన్ చౌదరిపై యూసుఫ్ పఠాన్ విజయం.. మమతా బెనర్జీ కీలక గెలుపుగా భావించవచ్చు.

**సుల్తాన్ పూర్‌లో మేనకాగాంధీ ఔట్**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం సుల్తాన్ పూర్ నుంచి సిట్టింగ్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి మేనకాగాంధీ ఓటమి పాలయ్యారు. మేనకాగాంధీపై ఎస్పీ అభ్యర్థి రాంభువాల్ నిషాద్ ఆధిపత్యం ప్రదర్శించారు. 2019లో బీఎస్పీ అభ్యర్థి చంద్రభద్ర సింగ్‌పై 15 వేల మెజారిటీతో గెలుపొందారు.

# నైతిక బాధ్యతతో ప్రధాని మోడీ రాజీనామా చేయాలి : జైరామ్ రమేష్

న్యూఢిల్లీ: ఇండియా కూటమి 200 స్థానాలు కన్నా ఎక్కువ సాధించే దిశలో ఉండడం ప్రధాని మోడీ తన పదవికి రాజీనామా చేయాలనే సంకేతాన్ని సూచిస్తున్నాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు తన ఎక్స్ పోస్ట్‌లో వ్యాఖ్యానించారు. బీజేపీ ఎక్కువ స్థానాలు కోల్పోవడంతో ప్రధాని మోడీ తప్పనిసరిగా నైతిక బాధ్యత తీసుకుని తన అగ్రస్థానాన్ని వదులుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ నేతృత్వం లోని ఎన్‌డిఎ కూటమి మెజార్టీ స్థానాలు గెలిచి, మోడీ మళ్లీ ప్రధాని అవుతారని మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. మొత్తం మీద నరేంద్రమోడీ మూడోసారి ప్రధాని అవుతారని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. దీంతో ప్రధాని మోడీ వరుసగా ఎక్స్ పోస్ట్‌ల్లో ప్రజలు తిరిగి ఎన్‌డిఎనే ఎన్నుకుంటారని, ఇండియా కూటమి అవకాశవాది అని వ్యాఖ్యానించారు.



# 11 లక్షల ఓట్ల మెజార్టీతో బిజెపి అభ్యర్థి విజయం



**నల్లగొండ:** లోక్‌సభ ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌కు చెందిన ఇండోర్ లోక్‌సభ స్థానంలో బిజెపి అభ్యర్థి శంకర్ లల్వాణీ 11 లక్షల 75వేల 092 ఓట్ల రికార్డు మెజార్టీతో విజయం సాధించారు. లాల్వాణీ తర్వాత రెండో స్థానంలో నోటాకు 2లక్షల 18వేల 674ఓట్లు పోలవ్వడం గమనార్హం. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ఇదే లోక్‌సభ ఎన్నికల్లో మరో ఆరుగురు అభ్యర్థులు 5 నుంచి 7లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలిచారు. అందులో నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కూడా ఉన్నారు. ఆయన 5, 59,906 ఓట్లతో గెలుపొందారు. కాగా, 1952 నుంచి మొదలుకొని దేశ లోక్‌సభ ఎన్నికల చరిత్రలో లల్వాణీ సాధించినదే అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. అంతకుముందు వరకు అత్యధిక మెజార్టీ రికార్డు మహారాష్ట్రకు చెందిన ప్రీతమ్ ముండే పేరిట ఉంది. తన తండ్రి దివంగత కేంద్ర మంత్రి గోపీనాథ్ ముండే రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మహారాష్ట్రలోని బీడ్ లోక్‌సభ స్థానానికి 2014లో జరిగిన ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన కూతురు ప్రీతం ముండే ఈ ఎన్నికల్లో 6,96,321 ఓట్ల ఆధిక్యతతో గెలిచి లోక్‌సభ ఎన్నికల్లో సరికొత్త రికార్డును నమోదు చేసింది. ఆమె సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శంకర్ రావు పాటిల్ 2,24,678 ఓట్లు మాత్రమే పొందారు.

# పవన్ కళ్యాణ్ గెలుపుపై చిరంజీవి ట్వీట్



హైదరాబాద్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విజయంపై ప్రముఖ నటుడు చిరంజీవి ఆసక్తికర ట్వీట్ చేశారు. 'ఎక్కడ నెగ్గాలో, ఎక్కడ తగ్గాలో తెలిసిన నిన్ను, తగ్గావని ఎవరు అనుకున్నా అది ప్రజలని నెగ్గించటానికే అని నిరపించిన నిన్ను చూస్తుంటే అన్నగా గర్వంగా ఉంది' అన్నారు. నువ్వు గేమ్ ఛేంజర్ వే కాదు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వి అని అందరూ కొనియాడుతుంటే నా హృదయం ఉప్పొంగుతోంది అన్నారు. 'నీవు ప్రారంభించే కొత్త అధ్యాయంలో నీకు శుభం కలగాలని, విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను' అంటూ ఎక్స్ వేదికలో రాసుకొచ్చారు. కాగా నెటజన్లు దీనిపై వివిధ రకాలుగా స్పందించారు.

# ఎక్కడా ఖాతా తెరవని బిఆర్ఎస్

రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలకు గానూ కాంగ్రెస్, బిజెపి పార్టీలు సమానంగా చెరో 8 స్థానాలు దక్కించుకున్నాయి. కాంగ్రెస్ ఎనిమిది చోట్ల విజయం సాధించగా, బిజెపి 8 స్థానాల్లో విజయం సాధించింది. ఎంఐఎం తన సీటును పదిలపరుచుకోగా, బిఆర్ఎస్ ఎక్కడా ఖాతా తెరవలేకపోయింది. ఖమ్మంలో నామ నాగేశ్వరరావు (బిఆర్ఎస్)పై రఘురాం రెడ్డి (కాంగ్రెస్) విజయం సాధించగా, వరంగల్‌లో ఆరూరి రమేశ్ (బిజెపి)పై కడియం కావ్య (కాంగ్రెస్) విజయ దుందుభి మోగించారు. నల్గొండలో సైదిరెడ్డి (బిజెపి)పై కుందూరు రఘువీర్ రెడ్డి (కాంగ్రెస్) గెలవగా,
మహబూబాబాద్‌లో మాలోత్ కవిత (బిఆర్ఎస్)పై బలరాం నాయక్ (కాంగ్రెస్) గెలుపొందారు. జహీరాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్ విజయం సాధించారు. భువనగిరిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి (కాంగ్రెస్) జయకేతనం ఎగురవేశారు. నాగర్‌కర్నూల్‌లో మల్లు రవి (కాంగ్రెస్), పెద్దపల్లిలో గడ్డం వంశీకృష్ణ (కాంగ్రెస్) విజయం సాధించారు. ఎంఐఎం పార్టీ ఒక్క స్థానంలో పోటీ చేయగా, ఆ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ వరుసగా ఐదోసారి హైదరాబాద్ ఎంపీగా విజయం సాధించారు.



**లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు వీరే :**

నల్గొండలో కుందూరు రఘువీర్ రెడ్డి (కాంగ్రెస్)
ఖమ్మంలో రఘురాంరెడ్డి (కాంగ్రెస్)
వరంగల్‌లో కడియం కావ్య (కాంగ్రెస్)
మహబూబాబాద్‌లో బలరాం నాయక్ (కాంగ్రెస్)
జహీరాబాద్‌లో సురేశ్ షెట్కార్ (కాంగ్రెస్)
భువనగిరిలో కిరణ్ కుమార్ రెడ్డి (కాంగ్రెస్)
నాగర్‌కర్నూల్‌లో మల్లు రవి (కాంగ్రెస్)
పెద్దపల్లిలో గడ్డం వంశీకృష్ణ (కాంగ్రెస్)
సికింద్రాబాద్‌లో కిషన్‌రెడ్డి (బిజెపి)
మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్ (బిజెపి)
చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి (బిజెపి)
మహబూబ్‌నగర్‌లో డి.కె.అరుణ (బిజెపి)
మెదక్‌లో రఘునందన్‌రావు (బిజెపి)
కరీంనగర్‌లో బండి సంజయ్ (బిజెపి)
నిజామాబాద్‌లో అర్వింద్ (బిజెపి)
అదిలాబాద్‌లో గోడెం నగేష్ (బిజెపి)
హైదరాబాద్‌లో అసదుద్దీన్ (ఎంఐఎం)

# వరుసగా ఐదుసార్లు ఓటమి.. ఎట్టకేలకు 20 ఏండ్ల తర్వాత సోమిరెడ్డిని వరించిన గెలుపు

హైదరాబాద్: నలభై ఏండ్ల రాజకీయ జీవితం.. కానీ గెలుపు రుచి చూసి 20 ఏళ్లయ్యింది. దాదాపు ఐదుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమినే చవిచూశారు. కానీ ఎట్టకేలకు ఇప్పుడు ఆరోసారి ఘనవిజయం సాధించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి కాకాని గోవర్దన్ రెడ్డి మీద 14 వేలకు పైగా మెజారిటీతో గెలుపొందారు.



**2004 నుంచి ఓటమే!**

నెల్లూరు జిల్లా సర్వేపల్లికి చెందిన సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి నాలుగు దశాబ్దాల నుంచి యాక్టివ్ పాలిటిక్స్‌లో ఉన్నారు. 1994 ఎన్నికల్లో సర్వేపల్లి నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. చంద్రబాబు కేబినెట్‌లో ఐదు శాఖలకు మంత్రిగా వ్యవహరించారు. 1999లో కూడా రెండోసారి గెలిచి మళ్లీ మంత్రి పదవి చేపట్టారు. ఆ తర్వాత వైఎస్సార్ ప్రభంజనంలో 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అదాల ప్రభాకర్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఇక 2014, 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కాకాని గోవర్దన్ రెడ్డి చేతిలోనూ ఆయనకు పరాజయం తప్పలేదు.

**చివరి నిమిషంలో టికెట్**

2019లో టీడీపీ ఘోర పరాభవం దృష్ట్యా ఈసారి గెలుపు గుర్రాలకే టికెట్ ఇవ్వాలని అనుకుంది. ఈ క్రమంలో మూడుసార్లు ఓడిపోయిన వారికి టికెట్ ఇవ్వబోమని నారా లోకేశ్ ప్రకటించారు. దీంతో సోమిరెడ్డి టికెట్‌పై అయోమయం నెలకొంది. తొలి రెండు జాబితాల్లో ఆయన పేరును ప్రకటించలేదు. అయితే చంద్రబాబుతో ఉన్న అనుబంధంతో సోమిరెడ్డి కోడలు శృతికి కూడా టికెట్ ఇవ్వాలని అనుకున్నారు. కానీ సోమిరెడ్డి చక్రం తిప్పారు. వైసీపీ అభ్యర్థి కాకానిని ఎదుర్కోవాలంటే ఆమె అనుభవం సరిపోదని.. తానైతేనే కరెక్ట్ అని అధిష్ఠానాన్ని నమ్మించాడు. ఎట్టకేలకు టికెట్ సంపాదించాడు.

**వర్కవుట్ అయిన సెంటిమెంట్!**

కష్టపడి ఎలాగోలా టికెట్ సంపాదించిన సోమిరెడ్డి.. గెలవడం అనివార్యమైంది. ఈ క్రమంలోనే సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించారు. ఇవే తనకు ఆఖరు ఎన్నికలని.. మద్దతిచ్చి గట్టెక్కించమంటూ వేడుకున్నారు. చివరకు ఆ సెంటిమెంట్ అస్త్రం వర్కవుట్ అయ్యింది. తాజా ఎన్నికల ఫలితాల్లో కాకానిపై 15,994 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు.

# నాసిక్‌లో కూలిన సుఖోయ్

మహారాష్ట్ర నాసిక్ జిల్లాలో భారత వైమానిక దళం (ఐఎఎఫ్)కు చెందిన సుఖోయ్ ఫైటర్ విమానం మంగళవారం కూలిపోయిందని పోలీసులు వెల్లడించారు. పైలట్, కో పైలట్ సురక్షితంగా దూకారని నాసిక్ రేంజ్ ప్రత్యేక ఇన్‌స్పెక్టర్ జనరల్ డిఆర్ కరాలె 'పిటిఐ'తో చెప్పారు. షిరాస్‌గావ్ గ్రామం సమీపంలోని ఒక పొలంలో విమానం కూలిందని ఐపిఎస్ అధికారి కరాలె తెలిపారు. వింగ్ కమాండర్ బోకిల్, సహ పైలట్ బిశ్వాస్ నడుపుతున్నఫైటర్ జెట్ మంగళవారం మధ్యాహ్నం 1.20 గంటలకు నిఫాద్ తెహసీల్‌లోని షిరాస్‌గావ్‌లో ఒక పొలంలో కూలింది. పైలట్లు ఇద్దరూ సురక్షితంగా బయట పడ్డారని, వారికి స్వల్ప గాయాలు అయ్యాయని మరొక పోలీస్ అధికారి తెలియజేశారు. వారిని హెచ్ఎఎల్ ఆసుపత్రికి తరలించారు. విమానం కూలిన తరువాత మంటలు అంటుకున్నాయి. మంటలను ఆర్పివేశారు. విమానం భాగాలు 500 మీటర్ల పరిధిలో పడ్డాయని ఆయన తెలిపారు. ఐఎఎఫ్, హెచ్ఎఎల్ భద్రత, సాంకేతిక విభాగాల బృందాలు ఆ ప్రదేశాన్ని సందర్శించారు.



# హసన్‌లో ప్రజ్వల్ రేవణ్ణ ఘోర పరాజయం

మహిళలపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటూ అరెస్టయిన ప్రజ్వల్ రేవణ్ణ హసన్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయాస్ పటేల్ చేతిలో ఓటమిపాలయ్యారు. హసన్ లోక్‌సభ స్థానం నుంచి జెడియు అభ్యర్థిగా పోటీ చేసిన ప్రజ్వల్ రేవణ్ణ 40,000 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 25 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ హసన్ లోక్‌సభ స్థానాన్ని చేజిక్కించుకోగలిగింది. గత ఏడాది జరిగిన కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజ్వల్ తండ్రి, మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ కుమారుడు హెచ్‌డి రేవణ్ణ చేతిలో హొలెనర్సీపూర్ స్థానంలో శ్రేయాస్ పటేల్ ఓటమి పాలయ్యారు. ఇప్పుడు హసన్ లోక్‌సభ స్థానంలో సిట్టింగ్ ఎంపి ప్రజ్వల్‌ను ఆయన ఓడించారు. ఏప్రిల్ 26న పోలింగ్‌కు కొద్ది రోజుల ముందు ప్రజ్వల్‌కు చెందిన శృంగార వీడియోలు హసన్ నియోజకవర్గవ్యాప్తంగా విస్తృతంగా సర్కులేట్ అయ్యాయి. ప్రజ్వల్ ఓటమికి ఇది కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. ప్రజ్వల్‌కు వ్యతిరేకంగా బిజెపికి చెందిన ఒక వర్గం పనిచేయడం కూడా పటేల్ విజయానికి కారణంగా తెలుస్తోంది. హసన్‌లో ఇద్దరు ప్రముఖ రాజకీయ నాయకుల మనవళ్ల మధ్య భీకర పోరాగా హసన్ ఎన్నికను అభివర్ణించవచ్చు. హసన్ తాత హెచ్‌డి దేవెగౌడను శ్రేయాస్ పటేల్ తాత జి పుట్టస్వామి గతంలో హసన్ ఎంపి ఎన్నికల్లో ఓడించారు. కాగా..హసన్ ఎన్నిక ఫలితంపై ప్రజ్వల్ బాబాయ్, జెడిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు హెచ్‌డి కుమారస్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఫలితాన్ని తాము ఊహించలేదని, ఈ ఫలితం తమను అసంతృప్తికి గురిచేసిందని చెప్పారు. ఇలా ఉండగా..బిజెపి, జెడిఎస్ మధ్య ఎన్నికల పొత్తు కమలం పార్టీలో తీవ్ర అసమ్మతికి దారితీసింది. ప్రజ్వల్ అభ్యర్థిత్వాన్ని హసన్ మాజీ ఎమ్మెల్యే ప్రీతమ్ గౌడ తీవ్రంగా వ్యతిరేకించారు.

